Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 90 | Friday 07.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 90 | శుక్రవారం 07. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్: 9440815774

## సేవభావంతో ఎన్టీఆర్ ట్రస్టు... ముందు ఉంటుంది

: నారా భువనేశ్వరి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : విజయవాడ లో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు.

**ఎప్పుడు తలుపులు తట్టినా అందుబాటులో.. :** ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మిగతా 2 లో

## కొత్త రేషన్ కార్డులు... అందిస్తాం

: నాదెండ్ల మనోహర్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం రేషన్ బియ్యం విషయంలో ఆర్గనైజ్డ్ మాఫియాను తయారుచేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో 76,854 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేస్తే..... కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేసిందని చెప్పారు. అంతేకాకుండా వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ ఉపయోగించడం జరిగిందని తెలిపారు. “రాష్ట్రంలో 2019-2024 మధ్య పౌరసరఫరాల దాడులలో 76,854 మెట్రిక్ టన్నుల మిగతా 2 లో


## ఇద్దరం ఎన్టీఆర్ దగ్గర కలసి పని చేశామని, ఎన్టీఆర్ తో...

# స్ఫూర్తి పొందాం...

ఎన్టీఆర్ తోడల్లుళ్ళ ఆత్మీయ కౌగిలింత - వైభవంగా ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ

మూడు దశాబ్దాల తరువాత ఒకే వేదిక పై నారా దగ్గుబాటి





“అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : చంద్రబాబుకు తనకు కు మధ్య ఏదేదో ఉందని రాస్తుంటారు, మాట్లాడుకుంటూ ఉంటారు! ఉన్న మాట వాస్తవమే కానీ, అదే జీవితం కాదు! అది గతం! మేమిద్దరం కలసిపోయాం! ఎటువంటి భేషజాలు లేవు! అందరం మంచిగా మిగతా 2 లో

## చరిత్ర ద్వారా అన్ని తెలుసుకుని భవిష్యత్‌లో...

# ముందుకెళ్లాలి

: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విశాఖపట్నం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తెలుగు భాషలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ హర్షణీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. విశాఖ గీతం యూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వెంకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన గుర్తింపునకు చరిత్ర అనేది ఒక పునాది అని తెలిపారు. ప్రపంచ చరిత్రను పుస్తకంగా రాయడం అంత తేలికేమీ కాదన్నారు. ఎన్టీఆర్ నటన గురించి పుస్తకం రాయడం కూడా సాధ్యమయ్యే పని కాదన్నారు. వివిధ సంఘటనల క్రమేణా ఎలా మారాయో చరిత్ర చెబుతుందని తెలిపారు. రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, మానవ సమాజంలోని అన్ని అంశాలు చరిత్ర చెబుతుందని చెప్పారు. చరిత్ర ద్వారా అన్ని తెలుసుకుని భవిష్యత్‌లో ముందుకెళ్లాలని ఆయన అన్నారు. చరిత్రను సరిగా నమోదు చేయడం చాలా అవసరమని చెప్పుకొచ్చారు. భారత దేశ చరిత్ర వక్రీకరణకు గురైందన్నారు. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన మిగతా 2 లో

## గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను...

# ఏర్పాటు చేశాం...

గంజాయి విక్రయిస్తే ఇక అంతే.. హోంమంత్రి స్ట్రాంగ్ వార్నింగ్



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ శాసమ ండలిలో మాదక ద్రవ్యాల విని యోగంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి మిగతా 2 లో

## చరిత్ర ఓ సముద్రం..

# చాలా తెలుసుకోవాలి

భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు

అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో గోయల్ చర్చిస్తున్నారన్న నిర్మలా సీతారామన్

భారత్ ఎగుమతులను దృష్టిలో పెట్టుకొని చర్చలు జరుపుతున్నట్లు వెల్లడి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :: చరిత్ర అనేది ఒక సముద్రం అని... తెలుసుకో వాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర, అనే పుస్తక , తెలుగు ఇంగ్లీష్ వెర్షన్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగిం చారు. లీనమై నాని తేలి ఈ పుస్తకాన్ని వెంకటేశ్వరరావు రాశారన్నారు. పుస్తకంలో కొన్ని అంశాలను చదివానని.. ప్రపంచ చరిత్రను క్రోడీకరి మిగతా 2 లో



## వర్సిటీల అభివృద్ధికి...

# కట్టుబడి ఉన్నాం

వర్సిటీల్లో ఖాళీలు వాస్తవమే... ఈ ఏడాదే భర్తీ చేస్తాం: మండలిలో నారా లోకేశ్

శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానం

3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరణ -ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు..


అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సాంకేతిక మిగతా 2 లో



## సీఎం గారూ.. మీరు చేస్తున్నది తెలంగాణ రైజింగ్ కాదు..

# తెలంగాణ ఫాలింగ్..

: హరీశ్‌రావు విమర్శ



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సీఎం రేవంత్ రెడ్డి పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి గారూ.. మీరు చేస్తున్నది తెలంగాణ రైజింగ్ కాదు, తెలంగాణ ఫాలింగ్ అని సూచించారు. గత ఆరేళ్లలో ఫిబ్రవరి నెల జీఎస్టీ కలెక్షన్ల వృద్ధి రేటు (2021 కరోనా సంవత్సరం మినహా) ఎప్పుడూ 6% కంటే ఎక్కువే నమోదు అయింది. కానీ రేవంత్ రెడ్డి పాలన కరోనా మిగతా 2 లో

# సంపాదకీయం

## రియల్ వార్ గా మారుతున్న ట్రేడ్ వార్

గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంతో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన డొనాల్డ్ ట్రంప్. ఇప్పుడు దేశాన్ని ఆ దిశగా మార్చేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఖర్చుల తగ్గింపుపై దృష్టి పెట్టారు. మరోవైపు వివిధ దేశాల నుంచి అమెరికా దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై సుంకాలను 25 శాతం పెంచారు. మార్చి 4వ తేదీ నుంచి సుంకాల పెంపు అమలులోకి వచ్చింది. అయితే దీనిపై స్పందించిన చైనా డబ్ల్యూటీసీలో పిటిషన్ వేస్తామని ప్రకటించింది. కానీ, ఇప్పటి వరకు ఆదిశగా అడుగు వేయలేదు. దీంతో ట్రంప్.. మొదట సుంక 10 శాతం పెంచుతామని తెలిపారు. ఇప్పుడు దానిని రెట్టింపు చేశారు. ఈ నేపథ్యంలో అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం స్పందించింది. ఈమేరకు ఎక్స్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా చైనాతో సమానంగా సంప్రదింపులు జరపాలని రాయబార కార్యాలయం నొక్కి చెప్పింది. "ఫెంటానిల్ సమస్యను అమెరికా నిజంగా పరిష్కరించుకోవాల నుకుంటే, ఒకరినొకరు సమానంగా చూసుకోవడం ద్వారా చైనాతో సంప్రదించడమే సరైన పని అని పేర్కొంది. అమెరికా యుద్ధాన్ని కోరుకుంటే, అది సుంకాల యుద్ధం అయినా, వాణిజ్య యుద్ధం అయినా లేదా మరేరకమైన యుద్ధంఅయినా పోరాడటానికి సిద్ధమే' అని పోస్టులు స్పష్టం చేసింది. చైనా దిగుమతులపై సుంకాల పెంపునకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఫెంటానిల్ సమస్యను తోసిపుచ్చింది. తన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి చైనా తీసుకున్న చర్యలు చట్టబద్ధమైనవి, అవసరమైనవని మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ ప్రజల సద్భావన దృక్పథంతో ఫెంటానిల్ సమస్యను పరిష్కరించడానికి అమెరికాకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. కానీ, అమెరికా చైనాపై నిందలు మోపడానికి యత్నిస్తోందని ఆరోపించింది. సుంకాల పెంపుతో చైనాపై ఒత్తిడి, బ్లాక్‌మెయిల్‌చేయడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. వారు తమకు సహాయం చేసినందుకు మమ్మల్ని శిక్షిస్తున్నారు. ఇది అమెరికా సమస్యను పరిష్కరించదని స్పష్టం చేసింది.అమెరికా, చైనా మధ్య మొదలైన ట్రేడ్ వార్.. రియల్ వార్‌కు దారి తీస్తుందా అన్న చర్చ జరుగుతోంది. అమెరికా చర్యలకు దీటుగా చైనా స్పందించడం చూస్తుంటే ఎక్కడా తగ్గేది లేదు అన్నట్లుగా చైనా ఉంది. ఈ నేపథ్యంలో ట్రేడ్ వార్ ఇలాగే కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అమెరికా వ్యతిరేక దేశాలను ఏకం చేస్తుందని అభిప్రాయపడుతున్నారుట్రంప్ పరిపాలన చైనా వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాన్ని విధించింది, ఇప్పటికే అమలులో ఉన్న 10 శాతానికి జోడించబడింది. ఈ సుంకాలు అమల్లోకి వచ్చాయి. ఇదే అంశంపై కెనడా, మెక్సికో నుంచి దిగుమతులపై కూడా ఇలాంటి సుంకాలు వర్తింపజేయబడ్డాయి. ఈ చర్యలు వాణిజ్య ఉద్రిక్తతలను పెంచాయి, ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి మరియు ఇప్పటికే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్న అమెరికన్లకు ఖర్చులను పెంచుతాయి. ఫెంటానిల్, దాని పూర్వగామి రసాయనాల ప్రవాహాన్ని అరికట్టడానికి అగ్ర మూడు యూఎస్ వాణిజ్య భాగస్వాములు తగినంతగా చేయలేదని ట్రంప్ ఆరోపించిన తర్వాత, వార్షిక వాణిజ్యంలో దాదాపు 2.2 ట్రిలియన్లకు అంతరాయం కలిగించే సుంకాలు ప్రవేశపెట్టబడ్డాయి.ఇక తన ఆరువారాల పాలనపై కాంగ్రెస్ ముందు మాట్లాడిన ట్రంప్, ఏప్రిల్ 2న మరిన్ని సుంకాలను అమలు చేస్తామని ప్రకటించారు, వాటిలో 'పరస్పర సుంకాలు' మరియు దీర్ఘకాలిక వాణిజ్య అసమతుల్యతలను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఇతర నాన్?టారిఫ్ చర్యలు ఉన్నాయి. 'ఇతర దేశాలు దశాబ్దాలుగా మనపై సుంకాలను ఉపయోగిస్తున్నాయి, ఇప్పుడు మన వంతు వచ్చింది' అని ట్రంప్ అన్నారు, భారతదేశం, దక్షిణ కొరియా, యూరోపియన్ యూనియన్, చైనా, ఇతర దేశాలు అమెరికా వస్తువులపై విధించిన అధిక సుంకాలను ప్రస్తావించారు.అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందన మరింత జాగ్రత్తగా ఉంది, కానీ దాని స్పందన తక్కువ కాదు. అమెరికా విధించిన 10% సుంకాలను చైనా 'వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు' అని వ్యాఖ్యానిస్తూ వ్యతిరేకించింది. చైనా ఇంకా పూర్తి స్థాయి ప్రతీకార సుంకాలను ప్రకటించలేదు, కానీ చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సుంకాలను ప్రపంచ వాణిజ్య సంస్థలో సవాలు చేస్తామని పేర్కొంది, ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను ఉల్లంఘిస్తుందని ఆరోపించింది. చైనా అధికారులు 'తగిన ప్రతిచర్యలు' తీసుకుంటామని హెచ్చరించారు, ఇందులో అమెరికా ఉత్పత్తులపై సుంకాలు, ఎగుమతి నియంత్రణలు, లేదా యువాన్ (చైనా కరెన్సీ) విలువను తగ్గించడం వంటివి ఉండవచ్చు. చైనా ఈ విషయంలో ట్రంప్‌తో సంభాషణల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు, ఎందుకంటే చైనా ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే పెద్ద ఎదురుదెబ్బలను ఎదుర్కొంటోంది.ఈ ప్రతీకార సుంకాలు అమెరికా ఎగుమతులను దెబ్బతీస్తాయి, ముఖ్యంగా రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. అమెరికాకు కెనడా అతిపెద్ద చమురు సరఫరాదారు కాబట్టి, ఇది ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేస్తుంది: చైనా ప్రతీకారం ఇంకా పూర్తిగా స్పష్టంగా లేనప్పటికీ, గతంలో ట్రంప్ మొదటి పర్యాయంలో విధించిన సుంకాలకు ప్రతిగా అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు (సోయాబీన్స్ వంటివి) మరియు టెక్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. ఇప్పుడు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవచ్చు.అమెరికా: ఈ ప్రతీకార చర్యల వల్ల అమెరికా వినియోగదారులకు ధరలు పెరగవచ్చు, సరఫరా గొలుసులు దెబ్బతినవచ్చు, మరియు ఆర్థిక వద్ధి మందగించవచ్చని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల వాణిజ్య యుద్ధం ముదిరే అవకాశం ఉంది.


# వర్సిటీల అభివృద్ధికి...

విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య, ఉద్యోగుల వివరాలు, ఖాళీల భర్తీ, యూనివర్సిటీల అభివృద్ధిపై మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీల్లో ఖాళీలు ఉన్నమాట వాస్తవమేనని తెలిపారు. ఈ ఏడాది ఖాళీలన్నీ భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వన్ మ్యాన్ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఆ ప్రక్రియ కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. "ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ విషయానికి వస్తే పరిశ్రమ నిపుణులతో ప్రాక్టీషనర్స్ పాఠాలు చెబితే బాగుంటుందని భావిస్తున్నాం. అక్రిడేషన్, క్వాలిటీ అస్యూరెన్స్ కూడా చాలా అవసరం. అది కూడా తీసుకువస్తున్నాం. ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్, కెపాసిటీ బిల్డింగ్, వారికి కావాల్సిన ఇంటర్నేషనల్ ఎక్స్ పోజర్ విజిట్ వంటివన్నీ ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. డిజిటల్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ చేస్తాం. బడ్జెట్ లో కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసేందుకు రూ.2వేల కోట్లు కేటాయించడం జరిగింది. మౌలికవసతులు, పరిశోధనల కోసం ఆ నిధులను ఖర్చుపెడతాం. కేంద్ర కూడా అనేక కార్యక్రమాల కింద విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయిస్తోంది. వాటిని జతపరచి కార్యక్రమాలు చేపడతాం. విశ్వవిద్యాలయాల్లో నియామకాల అంశం కూడా కోర్టులో ఉంది. దీనిపై ఏజీతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. విశ్వవిద్యాలయాల్లో 4,330 శాంక్షన్ పోస్టులు ఉంటే కేవలం 1,048 పోస్టులు భర్తీ చేశారు. 3,282 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేస్తాం. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ లో ఏపీ 9వ స్థానంలో ఉంది. 3 వ స్థానానికి తీసుకురావాలనేది లక్ష్యం. క్యూఎస్ ర్యాంకింగ్ లో టాప్-100లో ఒక ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం" అని అన్నారు.

**ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు.. లోకేష్ కీలక వ్యాఖ్యలు**

కళాశాల విద్యార్థుల ఆత్మహత్యలపై శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రశ్నించారు. వారి ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. విద్యాసంస్థల్లో పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని అన్నారు. పలు సమస్యలతో పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ర్యాగింగ్, ఒత్తిడి, ఫీజుల చెల్లింపు వల్ల ఎక్కువగా పిల్లలు ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయన్నారు. పాఠశాల విద్యలోనూ మానసికంగా వేధిస్తున్నారనే అంశాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్కూళ్లలో ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. పిల్లల్లో విద్యాపరంగా ఒత్తిడి తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకువస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ఆత్మహత్యలపై నివారణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలపైనా ఉందని చెప్పారు. ఆత్మహత్యల విషయమై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు విద్యాసంస్థలు బాగుంటాయనే ప్రచారం బయట ఉందని.. ఇది సరైనది కాదని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల మంది పిల్లలు దూరమయ్యారని అన్నారు. చాలా మంది ప్రైవేటు విద్యా సంస్థలవైపు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్ పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఇద్దరం ఎన్టీఆర్ దగ్గర కలసి పని చేశామని...






ఉండాలి! అందరికి మంచి జరగాలి. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. సమస్యలను అధిగమించడమే జీవితం! ఆశాజనక భవిష్యత్ కోసం కలిశాం! అలా అని రాజకీయాల్లోకి ఏమీ రావడం లేదు. పుస్తకాలు రాసుకుంటూ బతికేస్తాను" అని డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన మనసులోని మాటలు వెల్లడించారు. గురువారం విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన "ప్రపంచ చరిత్ర" పుస్తక ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, భరత్ పాల్గొన్నారు.ముందుగా

రచయిత డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఉద్వేగభరితంగా మాట్లాడారు. భవిష్యత్ తరాల కోసం అనేక గ్రంథాలు అధ్యయనం చేసి ఈ ప్రపంచ చరిత్ర రాసినట్లు తెలిపారు. 30 ఏళ్ల తరువాత తన చేతిలోకి మైకు వచ్చిందని, అందుకే ఎక్కువ మాట్లాడుతున్నా అని వెంకటేశ్వరరావు నవ్వులు పూయించారు. మైక్ ఉందని కాదు గానీ, తనకు తక్కువ మాట్లాడటం, ఎక్కువ వినడం ఇష్టం అని, కానీ, ఇవాళ ప్రముఖుల ముందు, మీ ముందు మాట్లాడే అవకాశం చాలకాలం తరువాత వచ్చిందని, అందుకే మనసులో మాటలు చెప్పుకుంటున్నా అని ఆయన అన్నారు. ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర రాశారు సంతోషం. భారతదేశ చరిత్ర వక్రీకరిణ జరిగింది, వాస్తవాలను పరిశోధించి భారత దేశ చరిత్ర రాయమని దగ్గుబాటి వెంకటేశ్వరావుకు సూచించారు. ప్రపంచ చరిత్ర ను సరళమైన భాషలో పుస్తకరూపంలో తీసుకురావడం సంతోషకరం అభినందనీయం అన్నారు. అమ్మ భాష కళ్ళు అయితే, కళ్ళజోడు ఆంగ్ల భాష అని, ప్రభుత్వ ఉత్తర్వ్యులు తెలుగులోనే వచ్చేలా చూడాలని చంద్రబాబును కోరారు. తాను పదవీ విరమణ మాత్రమే చేశానని, పెదవి విరమణ చేయలేదని చెప్పారు. పొలిటికల్ రిటైర్డ్ మాత్రమే కానీ నాట్ టైర్డ్ అన్నారు. చంద్రబాబు పరిపాలనాదక్షుడు, అభివృద్ధి కాముకుడు అని అభినందించారు. నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు లోతైన అధ్యయనంతో అద్భుతంగా ప్రపంచ చరిత్ర రాశారని, ఆయన రచయిత కానీ రచయిత అని, గొప్ప సాహసం చేశారని అభినందించారు. ఇద్దరం ఎన్టీఆర్ దగ్గర కలసి పని చేశామని, ఎన్టీఆర్ తో స్ఫూర్తి పొందామన్నారు. వెంకటేశ్వరరావు డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా వైద్య మంత్రిగా ప్రాక్టీస్ చేశారని కొనియాడారు. డాక్టర్ అయి సినిమాలు కూడా తీసారని నవ్వించారు. ఎన్ని కష్టాలున్న తమ కుటుంబంలో జోవియల్ గా హ్యాపీగా సంతోషంగా కనిపించే ఒకే ఒక వ్యక్తి వెంకటేశ్వరరావు అని అభినందించారు. ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి ప్రస్తుతం పిల్లలతో ఆడుకోవడం, స్నేహితులతో విదేశీ షికార్లు, మధ్యాహ్నం పేకాటతో సంతృప్తికర జీవితం గడుపుతున్నారని ప్రసంశించారు. దగ్గుబాటి ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తారని, అందుకు నిదర్శనం ప్రపంచ చరిత్ర పుస్తకం అని, ఆయన రాస్తారని ఊహించ లేదన్నారు. ఈ పుస్తకం గురించి దగ్గుబాటి చాలా చెప్పారని, ఇంకా తాను చదవలేదని, అందుకే తనకు పూర్తిగా అర్థం కాలేదని, సమయం చూసుకుని తప్పకుండా చదువుతానని చంద్రబాబు అన్నారు. చరిత్ర ను వక్రీకరించకుండా ఉన్నది ఉన్నట్లు రాసానని చెప్పారు, ఇది అద్భుత పుస్తకం, ప్రతి ఇంట్లో ఉండాల్సిన పుస్తకం అని మెచ్చుకున్నారు. నిర్మల సీతారామన్ మాట్లాడుతూ గెలిచిన వాళ్ళు చరిత్ర సరిగ్గా రాయగలరని, ఓడిన వాళ్ళు వక్రీకరిస్తారని, చరిత్ర రాయడం చాలా క్లిష్టం అన్నారు. ప్రపంచ చరిత్ర వాస్తవాలను వెంకటేశ్వరరావు పూర్తిగా ఔపాసన చేసుకుని నిమగ్నమై స్పష్టంగా రాసారని, చదవాలనే ఆసక్తి పెంచారని అభినందించారు. ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు ఎంపి గా చేసిన వెంకటేశ్వరరావు తన జీవితాన్ని తనకిష్టంగా మలచుకున్నారని ప్రసంశించారు. భారత దేశ చరిత్ర రాసిన వాళ్ళు సరిగా రాయలేదని, రాసిన మంచి పుస్తకాలు మాత్రం పాపులర్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో మంచి చెడు వుంటాయని, వాటిని చెప్పే ధైర్యం రాయగల సత్తా రచయితకు ఉండాలన్నా రు. రాజకీయంగా సామాజికంగా సినిమా పరంగా విజయం సాధించిన గొప్ప కుటుంబం ఎన్టీఆర్ కుటుంబం అని, ఇప్పుడు చరిత్రను తీసుకొచ్చి రచయితగానూ విజయం సాధించి ఒక చరిత్ర సృష్టించారని అభినందించారు. దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ 35 ఏళ్ల రాజకీయ చరిత్రలో మచ్చ లేని నేతగా రాణించి ఇప్పుడు రచయితగా కూడా విజయం సాధించారని వెంకటేశ్వరరావును అభినందించారు. ఈ సభలో తన పాత్ర ఏమిటో మా కుటుంబ సభ్యులను అడిగినా ఇంత వరకు చెప్పలేదన్నారు. సంక్షోభం లో వున్న రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని ప్రసంశించారు. వేదికపై నారా దగ్గుబాటి ఆత్మీయ అలింగనం అందరినీ ఆకట్టుకుంది.

**నారా భువనేశ్వరిని, ట్రస్ట్ నిర్వాహకులను అభినందిస్తున్నాను: సీఎం చంద్రబాబు :**

నారా భువనేశ్వరి నేతృత్వంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ విజయవాడ కేంద్రంగా తన సేవలను మరింత విస్తరించనుంది. ఈ క్రమంలో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ట్రస్ట్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఇది మరో మైలురాయి అని నారా భువనేశ్వరి అభివర్ణించారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పేదలకు, అభాగ్యులకు సాయం అందించే మహోన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ నేడు విజయవాడలో సొంత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్న వేళ నారా భువనేశ్వరిని, ట్రస్ట్ నిర్వాహకులను అభినందిస్తున్నానని తెలిపారు. "28 ఏళ్ల కిందట స్థాపించిన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కోట్లాది మందిని విపత్కర పరిస్థితుల్లో ఆదుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకోవడమే కాకుండా, బ్లడ్ బ్యాంక్ ద్వారా ఎన్నో ప్రాణాలను నిలబెడుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్... సేవా కార్యక్రమాలు చేసేవారికి స్ఫూర్తినిస్తోంది. తలసేమియా బాధిత పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటున్న ఎన్టీఆర్ ట్రస్ట్ తన సేవలను విస్తరించే క్రమంలో జరిగిన నేటి నూతన భవన శంకుస్థాపన సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజ్ మెంట్ కు, సిబ్బందికి, దాతలకు అభినందనలు తెలుపుకుంటున్నాను" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# చరిత్ర ఓ సముద్రం..

సమగ్రంగా రాశారని తెలిపారు. గతంలో చరిత్ర రాసిన వాళ్ళు దేశానికి న్యాయం జరిగేలా రాయలేదని.. దేశంపై ఆధిపత్యం చలాయించిన వాళ్ళు తమకు అనుకూలంగా చరిత్రను రాసుకునే ప్రయత్నం జరిగిందని అన్నారు. జరిగినవి జరిగినట్టుగా రాయగలిగే ఆత్మవిశ్వాసం ఉండాలన్నారు. జరిగిన చరిత్రను జరిగినట్టు చెప్పాల్సిన సంస్కృతి మనదని చెప్పుకొచ్చారు. చరిత్రకారులు వారి ఆలోచనలకు అనుకూలంగా చరిత్రను రాశారు కానీ.. వాస్తవాలు వెలుగులోకి తీసుకురాలేదని తెలిపారు. చరిత్రను వక్రీకరించి రంగు పులిమే కార్యక్రమం పాశ్చాత్య దేశాల్లో కూడా జరిగిందన్నారు. ఓకిజం అనేది అమెరికాలో జరిగిందని.. ఇప్పుడు ట్రంప్ వచ్చాక ఓకిజం లేదంటే అందులో అర్థం ఏముందని అన్నారు. ఆఫ్టర్ ట్రంప్ వరల్డ్ హిస్టరీ ఇన్ డిఫరెంట్.. దానిపై కూడా అధ్యయనం చేయాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కుటంబమంతా రాజకీయంగా, సామాజికపరంగా విజయాలు సాధించిన కుటుంబమని... ఈ పుస్తకం ఆవిష్కరణ ద్వారా మరో విజయాన్ని సాధించగలరని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పేర్కొన్నార్నారు.

**భారత్‌పై విధిస్తున్న సుంకాల మీద చర్చించేందుకు గోయల్ అమెరికా వెళ్లారు: నిర్మలా సీతారామన్**

భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాల అంశం మీద చర్చించేందుకు కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రిత్వ శాఖతో ఆయన చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. భారత్ ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్లు, న్యాయవాదులు, వివిధ సంఘాల నుండి సలహాలు, సూచనలను తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేర్పులు చేస్తామని స్పష్టం చేశారు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత గడువు ఉంటుందని, పార్లమెంటు తిరిగి ప్రారంభమయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుందని గుర్తుచేశారు. ఆ తర్వాతే ఆమోదస్తామని తెలిపారు. అవసరమైన అభిప్రాయాలు, సూచనలు వస్తే సవరణలు చేసి ఆమోదిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలను నిర్మిస్తోందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. మనం ఉపయోగించుకునే వాటికే పన్నులు చెల్లిస్తామని తెలిపారు. కారును కొనుగోలు చేసిన వారే పన్నులు చెల్లిస్తారని, కొనుగోలు చేయని వారు పన్ను చెల్లించరని తెలిపారు. రోడ్డును వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారని తెలిపారు. ఉపయోగించుకునే వాటికి పన్నులు చెల్లిస్తేనే రోడ్లు నిర్మించగలమని అన్నారు.

# సీఎం గారూ.. మీరు చేస్తున్నది...

సమయాన్ని తలపిస్తూ ఒక శాతం మాత్రమే నమోదు చేసిందని తెలిపారు.మీరు, మీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ఇది మరో నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తికి ఇది అద్దం పడుతున్నదని హరీశ్‌రావు అన్నారు. హైడ్రా, మూసీ వంటి తలా తోక లేని నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్ల ఆగస్టు 2024 తర్వాత రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 2024 ఏప్రిల్ - నవంబర్, 2023 ఏప్రిల్ - నవంబర్ మధ్య కాలంలో వాహన విక్రయాలు పోల్చితే -0.8 % నమోదు అయ్యినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.GST ఆదాయంలో తక్కువ వృద్ధి రేటు, రిజిస్ట్రేషన్లు, వెహికిల్ టాక్స్ లో నెగెటివ్ వృద్ధి రేటు రేవంత్ రెడ్డి పాలన వైఫల్యాన్ని ఎండ గడుతున్నాయని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలకు క్షమాపణలు చెప్పి.. పాలన పై శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు.

# కొత్త రేషన్ కార్డులు...



పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ అరెస్ట్ అయిన వారి సంఖ్య 9,664 మంది. ఇందులో 148 మందిని రెండుసార్లు కంటే ఎక్కువ పర్యాయాలు అరెస్ట్ చేశారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు జిల్లా సెషన్స్ కోర్టు ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయి. బియ్యంతో పాటు 512 వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలో 50 వేల మెట్రిక్ టన్నులు బియ్యం జప్తు చేశారు. ఇందులో 25 వేల 386 మెట్రిక్ టన్నులు పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. 13 సంస్థలపై కేసు నమోదైంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికీ రేషన్ బియ్యం కోసం ఎదురుచూసే వాళ్లు ఉన్నారు. త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల వివరించారు.

# గంజాయి నియంత్రణ కోసం...

మాట్లాడుతూ.. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని మొట్టమొదటి టార్గెట్‌గా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి నియంత్రణ కోసం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం ఇంటి దగ్గరే గంజాయి తాగి అత్యాచారం చేస్తే కనీసం నిందితులను గుర్తించే పరిస్థితి లేకుండా ఉన్నాయని మండిపడ్డారు. 2021 దేశ వ్యాప్తంగా 7 లక్షల 40 వేల గంజాయి దొరికితే అందులో 2 లక్షల గంజాయి ఏపీలో పట్టుపడిందని వెల్లడించారు. డ్రోన్ కార్పొరేషన్‌తో డ్రోన్‌లు వాడకం తీసుకొచ్చామని తెలిపారు. డ్రోన్ వస్తే పోలీసులు వస్తారని అనేక ప్రాంతాల్లో స్వయంగా గంజాయి పండిస్తున్న వాళ్లే ధ్వంసం చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. గంజాయి సాగు అనేది 90% వరకు తగ్గిపోయిందని తెలిపారు. నార్కోటిక్ చట్టం ప్రకారం సాగు చేసిన, అమ్మిన, దానిని ప్రేరేపించిన, దానిని ఉపయోగించిన గంజాయి విషయంలో కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. అనేక మంది వెనుకబడిన వర్గాల పిల్లలు ఈ కేసుల్లో ఇరుక్కున్న మాట వాస్తవమన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్లలో గంజాయి నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఆస్తులు జప్తు కూడా చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి కొకైన్ కేసు కూటమి ప్రభుత్వంలో కాదని.. 2021లో వైజాగ్‌లో మూడు గ్రాములకు సంబంధించి కొకైన్ కేసు నమోదు జరిగిందని చెప్పారు. 2025లో గుంటూరులో కొకైన్ కేసు నమోదు చేశామన్నారు. డ్రగ్ కంట్రోల్.. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లతో కోఆర్డినేషన్ చేస్తున్నామన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని మత్తు పదార్థాలకు బానిసలైన వారిని డీ అడిషన్ సెంటర్లకు పంపిస్తున్నామన్నారు. ఏపీలో సాగు తగ్గిన తర్వాత ఒడిస్సా నుంచి ఏపీకి ఎక్కువగా ట్రాన్స్‌పోర్టు అవుతుందన్నారు. 70 వేల కిలోల గంజాయిని ఒడిస్సా నుంచి వస్తున్న నేపథ్యంలో పట్టుకోవడం జరిగిందని.. దానిని స్మాష్ చేయడం జరిగిందన్నారు. ఒడిస్సా ప్రభుత్వంతో కూడా ఒక కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు ప్రభుత్వాలతో కూడా కోఆర్డినేషన్ మీటింగ్లు ఏర్పాటు చేస్తున్నామని హెూంమంత్రి అనిత పేర్కొన్నారు.

# చరిత్ర ద్వారా అన్ని తెలుసుకుని...

భాషలో తీసుకురావడం ముదావహమని పేర్కొన్నారు. "నేను ప్రస్తుతం రాజకీయాల్లో లేను. నేను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదు" అని అన్నారు. మాతృభాషలో విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. ముందు మాతృభాషను అందరూ నేర్చుకోవాలని సూచించారు. మాతృభాష కళ్ల వంటిది.. ఆంగ్ల భాష కళ్లద్దాల వంటిదని మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ హాజరయ్యారు.

# సేవభావంతో ఎన్టీఆర్ ట్రస్టు...

మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు.

**25 ఏళ్లుగా నిరంతర సేవలు.. :**

ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డైట్ వివరాలు అందిస్తున్నామని, రక్తదానాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని కోరుతున్నానని నారా భువనేశ్వరి అన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద కిరాణా దుఖానం

## ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: కుప్పం మున్సిపల్ పరిధిలో ఒక అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఒక కిరాణా దుకాణదారుడు నేరుగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద దుకాణం ఏర్పాటు చేసుకున్నాడు. ఇక్కడ నుంచే వ్యాపార లావాదేవీలు జరుగుతుండడం గమనార్హం. వినియోగదారులు ఈ తంతును చూసి కూడా కిరాణా దుకాణంలో తమకు కావలసిన వస్తువులను కొని తీసుకెళ్తున్నారు. ఈ వీధి గుండా నిత్యం విద్యుత్ అధికారులు, రెవెన్యూ, సంక్షేమ అన్ని శాఖల అధికారులు ప్రయాణిస్తుంటారు. ఇంత ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ వద్ద కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకోవడం పై ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదు. వేసవి కాలంలో కానీ.. వర్షాకాలంలో కానీ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎలాంటి ఆక్రమణలు లేకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్, విద్యుత్ అధికారులపై ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. వెంటనే ప్రమాదం జరగకముందే ట్రాన్స్ఫార్మర్ వద్ద ఏర్పాటుచేసిన దుకాణాన్ని తొలగించి అక్కడ చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తులకు మరోచోట అవకాశం కల్పించి భారీ ప్రమాదం రాకముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కుప్పం ప్రజలు కోరుతున్నారు.

## జయమ్మ భౌతిక కాయానికి ...

# నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



వెదురు కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 06: వెదురు కుప్పం మండలం,ఇనాం కొత్తూరు గ్రామంలో టిడిపి కార్యకర్త దేవరాజులు మందిడి తల్లి జయమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డిల్లీ రెడ్డి, ఇనామ్ కొత్తూరు గ్రామ కమిటి అధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్ పి.ధర్మా రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు ఇరగమందిడి,నాయకులు భాస్కర్ రెడ్డి,కొమరగుంట గ్రామ కమిటి అధ్యక్షులు పి. మోహన్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సమరసత సేవా ఫౌండేషన్ అందరికీ....

# పేరుపేరునా నమస్కారములు



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: చిత్తూరు జిల్లా కార్వేటి నగరం ఖండ వెదురు కుప్పం మండలంలో గొడుగు చింత పంచాయతీ గొడుగు చింత గ్రామంలో డాక్టర్ మధుగారు వారి సిబ్బంది చవట గుంట శ్రీ ద్రౌపతమ్మ దేవాలయం ఎదురుగా డాక్టర్ గా పనిచేస్తున్నారు వారి కుటుంబ సభ్యులు ఐదు మంది ధర్మనిధి సభ్యత్వాలు రసీదులు పొందినారు. కనుక వారికి ఫౌండేషన్ తరపున కన్వీనర్లు తరపున ధన్యవాదాలు. జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ ఓం నమో వెంకటేశాయ ఓం నమో భగవతే వాసుదేవాయ ఓం నమశివాయ ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ హరే కృష్ణ హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ హరే రామ హరే రామ

## కుప్పం పి.ఈ.ఎస్ మెడికల్ కళాశాల....

# వ్యవస్థాపకులు దొర స్వామి నాయుడు మృతి

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాల వ్యవస్థాపకులు దొరస్వామి నాయుడు మృతి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. గురు వారం బెంగళూరులో తుది శ్వాస విడిచిన స్వర్గీయ దొరస్వామి నాయుడు మృతి పట్ల చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీలో తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్య వహిస్తున్న కుప్పంలో.., పి ఈ ఎస్ మెడికల్ కళాశాలను స్థాపించి, ఎందరో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశాడని దొరస్వామి నాయుడు సేవలను కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని.., తమలాంటి వారందరికో దొరస్వామి నాయుడు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. దొర స్వామి నాయుడు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చిత్తూరు ఎంపి వెల్లడించారు. సామాజిక దృక్పథం కలిగిన దొరస్వామి నాయుడు సేవలను కుప్పం ప్రజలు ఎప్పటికీ మరువరని తెలిపారాయన.



## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని....

# కలిసిన విద్యార్థి సంఘ నాయకుడు



పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 06: అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లో విద్యార్థి సంఘ నాయకుడు వి హరి ప్రసాద్ రెడ్డి కలిశారు ఈ సందర్భంగా విద్యార్థులు నిరుద్యోగులు యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని వైఎస్ జగన్ మోహన్ హన్ రెడ్డి తెలిపారు.

# కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ....

# చిరు వ్యాపారులకు నారీ శక్తి- పర్యావరణ హిత సైకిలను పంపిణీ చేసిన కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్,





కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 06: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కుప్పం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు నారీ శక్తి- పర్యావరణ హిత సైకిళ్లను గురువారం సాయంత్రం కుప్పం బస్టాండ్ - ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలలో చిరు వ్యాపారులు చేస్తున్న మహిళలకు కడా ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, సి ఈ ఎస్ ఎల్ డెలిగేట్స్ రీతూ పంపిణీ చేశారు. కడా వారు ఈఈ ఎస్ ఎల్ వారితో చేసుకున్న ఒప్పందం మేరకు సి ఈ ఎస్ ఎల్ యొక్క స్త్రీ ప్రోగ్రాం కింద ఎనర్జీ చాంపియన్ లకు ఇ-సైకిల్ ల పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. రూ.40 వేలు విలువ చేసే ఈ -సైకిల్ ను రూ.9,450 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో అందిస్తున్నట్లు తెలిపారు. సి ఈ ఎస్ ఎల్ యొక్క స్త్రీ కార్యక్రమం కార్గో ఎలక్ట్రిక్ సైకిళ్ల ద్వారా మహిళా స్వయం సహాయక బృందాల నుండి వచ్చిన మహిళా వ్యవస్థాపకులకు స్వచ్ఛ రవాణా, అతి తక్కువ ఖర్చు తో కూడుకున్న పరిష్కారాలను అందించడం ను లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఆంధ్ర ప్రదేశ్ లోని కుప్పం లో 400 మంది ఎస్ హెచ్ జి మహిళలకు ఈ సైకిల్స్ అందిస్తున్నట్టు తెలిపారు. ఈ - సైకిల్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం, గ్రామీణ మహిళల వ్యవస్థాపకతను కూడా పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, శాంతిపురం మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు, గుడుపల్లి మండల టిడిపి అధ్యక్షులు బాబు నాయుడు, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ దామోదర్ నాయుడు, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ సోమశేఖర్, మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, మంజునాథ్, బిజెపి నాయకులు శివశంకర్, జనసేన నాయకులు నరేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయమ్మ, భాగ్యలక్ష్మి త్రిలోక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ముందు వెళ్తున్న లారీని ఢీకొన్న ....

# కంటైనర్, తప్పిన ప్రాణాపాయ



గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: గంగవరంమండలం పలమనేరు బెంగళూరు జాతీయ రహదారి మామడుగు వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు, కేరళ నుండి మహారాష్ట్ర వెళుతున్న లారీని వెనక నుండి ఢీ కొట్టిన ఖాళీ గాజు సీసాలతో వస్తున్న కంటైనర్ వెనక నుండి ఢీకొనడంతో, ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు కాగా ఎవరికి ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో స్థానికులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లారీ డ్రైవర్లు పోలీసులకు సమాచారం అందించామన్నారు. ఒకదానికొకటి ఇరుక్కున్న లారీ కంటైనర్ లను పక్కకు తీసి ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు.

# ఆరోగ్య సేవల్లో ఆణిముత్యం కుసుమ

పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 06: అన్నమయ్య జిల్లా పీలేరు గత మూడు దశబ్దలుగా వైద్య ఆరోగ్య శాఖ లో పేద గ్రామీన ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న పీలేరు మండల మునకు చెందిన శ్రీమతి కుసుమ ఆరోగ్య పర్యవేక్షకులు వారికి ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుచున్నాము. గ్రామీణ పల్లెల్లో పుట్టిన బిడ్డ దగ్గర నుండి వయసు మళ్ళిన వృద్ధులు వరకూ ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలను, పథకాలను నిరంతరం వారి గడపకు చేరుస్తూ అందరి మన్ననలు శ్రీమతి కుసుమ పొందుచున్నారు. ఆమె చేతుల మీదుగా ఎంతో మందికి గర్భవతులకు మాతాశిశు సేవలు అందించిన ఘనత కుసుమ గారికి దక్కుతుంది అనడం లో అతిషయోక్తి లేదు. క్షయ, మలేరియా, డెంగీ మరీ ముఖ్యంగా కరోనా ప్రభలిన సమయం లో తన సొంత నిధులను కూడా వెచ్చించి కరోనా భాధితులకు ఆహారము అందించిన అన్నదాత గా నిలిచారు.అత్యవసర సమయములలో పిలిచిన వెంటనే పలికి ఆరోగ్య సేవలు, సలహాలు, రిఫరల్ చేయడం లో అందరి మన్ననలు పొంది జిల్లా స్థాయిలో ఉత్తమ ఆరోగ్య పర్యవేక్షకులు గా పలుమార్లు సత్కరించబడినారు. మహిళామణులలో ఆణిముత్యం మన కుసుమ గారికి భవిష్యత్ లో మరిన్ని అవార్డ్స్ రావాలని వారు మంచి ఉన్నత స్థాయికి చేరుకొని నిరుపేద ప్రజలకు నిరంతరం సేవలు అందించాలని పలువురు స్నేహితులు, బంధువులు, అభిమానులు, ఆకాంక్షించారు.



## హెచ్ డబ్ల్యు గ్రామంలో ....

# చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమం

వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయితీ పెరుమాళ్ళపల్లి హెచ్ డబ్ల్యు గ్రామంలో చెత్త బుట్టలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం స్థానిక సర్పంచి సెక్రటరీ స్థానిక ప్రజాప్రతినిధులు టిడిపి బూత్ కమిటీ అధ్యక్షుడు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి టిడిపి యువ నాయకులు కె తిరుమలరెడ్డి శివ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ....

# చొరవతో భూఆక్రమణలపై విచారణ

## : కలెక్టర్ చామకూరి.




పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: అపీలేరున్నమయ్య జిల్లా పీలేరు మండలంలో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో విచారణ చేపట్టామని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు.గురువారం ఆయన పీలేరులో పర్యటించి తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పీలేరు మండల వ్యాప్తంగా 550 అర్జీలు వచ్చాయని వాటిలో 500 వరకు సమస్యలు పరిష్కరించామని 50 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని. మిగతా వాటికి కూడా సమస్య పరిష్క రిస్తామని ఆయన అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించ లేమని ఆయన స్పష్టం చేశారు. పీలేరులో జరుగుతున్న భూ ఆక్రమణలపై శరవేగంగా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఆరు పంచాయతీల పరిధిలో 600 ఎకరాలు ప్రభుత్వ డికేటి భూముల ఆక్రమణకు గురైనట్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు విచారణ చేపట్టామని ఈ విచారణ 338 ఎకరాలు ఇప్పటికే పూర్తి చేసామని మిగతా భూములు కూడా విచారణ పూర్తి చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ విచారణలో బయటపడ్డ భూ ఆక్రమణలు తొలగిస్తామని ఎన్ని అడ్డంకులు ఉన్న వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ప్రభుత్వ భూములు కాపాడటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. డికెటి, ప్రభుత్వ భూముల్లో వెంచర్లు వేసి పేద, మధ్యతరగతి ప్రజలకు విక్రయి స్తు న్నారని ఈ వ్యవహారంలో సర్వే నెంబర్లు మార్చి ఇతరులకు విక్రయి స్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## దొర స్వామి నాయుడు మృతి....

# తీరని లోటు

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాల వ్యవ స్థాపకులు దొరస్వామి నాయుడు మృతి తీరని లోటని టిడిపి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం బెంగళూరులో తుది శ్వాస విడిచిన స్వర్గీయ దొరస్వామి నాయుడు మృతి పట్ల కుప్పంలో పలువురు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కూటమి నాయకులు సభ్యులు పలువురు రాజకీయ నాయకులుసంతాపం ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్య వహిస్తున్న కుప్పంలో పి ఈ ఎస్ మెడికల్ కళాశాలను స్థాపించి, ఎందరో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశాడని దొరస్వామి నాయుడు సేవలను కుప్పం ప్రముఖులు కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని తమలాంటి వారందరికో దొరస్వామి నాయుడు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన దొరస్వామి నాయుడు సేవలను కొనియాడారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## డాక్టర్ కోటేశ్వరబాబు

శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: శ్రీకాళహస్తి విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు పురస్కార గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందిస్తున్న ఆయన గురువారం రేణిగుంట మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మండలంలోని గాజులమండ్యం, గుత్తివారిపల్లి, అన్నాస్వామిపల్లి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ మూడు పాఠశాలల్లో మొత్తం 68 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు వంటి సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ అన్నింటిలో కన్నా విద్య ఎంతో గొప్పదని అలాంటి విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారిలో విద్య పట్ల అసక్తిని కల్పించాలనే సంకల్పంతో ముందుడుగు వేసి ప్రతియేటలా పరీక్షా సామాగ్రితోపాటు నోటుపుస్తకాలు వంటివి పంపిణీ చేస్తున్నానని తెలిపారు. అలాగే పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాల సాధనతో పాఠశాలకు, ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం, గుత్తివారిపల్లి, అన్నాస్వామిపల్లి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, పురుషోత్తం, సునీత తదితరులు పాల్గొన్నారు.



## ఓటేరు చెరువు వేరు రైతు భూములు .....

# వేరు అసత్యాలు ప్రచారంచేయకండి,అబాండాలు వేయవద్దు

## శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు




శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: శ్రీకాళహస్తి రైతులు కు ఉన్న భూమి వేరు వేరుని రైతులు చెరువు ను ఆక్రమించుకోలేదని ఓటేరు చెరువును కాపాడుకుంటూ రైతులకు అన్యాయం జరగకుండా వారు కొనుగోలు చేసిన భూమి పై ఎలాంటి అసత్యాలు అబాండాలు వేయవద్దని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్ .సి .వి నాయుడు కోరారు. తనపై సిపిఎం, సిపిఐ నాయకులు అబాండాలు వేయడం సరికాదని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవహరించడం తగదన్నారు. శ్రీకాళహస్తిలో ఎస్సీవీ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం నాయకులు నాగరాజు, సిపిఐ నాయకులు మురళి రైతుల భూములపై, తనపై ఆరోపణలు చేయడాన్ని ఎస్ సి వి నాయుడు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవహరించడం తగదన్నారు. సర్వే నెంబర్ 376లో 12 ఎకరాల 45 సెంట్లు ఓటేరు చెరువు అని, సర్వే నెంబర్ 370లో ఆరు ఎకరాల 70 సెంట్లు కసిం కాలువ ఉందని, సర్వే నెంబర్ 377లో 17 ఎకరాల 18 సెంట్లు రైతుల భూమి ఉందని తెలిపారు. చెరువు వేరే రైతు భూములు వేరే అని వివరించారు. 1906 లోనే బ్రిటిష్ వారు తయారు చేసిన ఏ రిజిస్టర్ , రిజిస్ట్రీ ఆఫ్ హోల్డింగ్ లో నమోదయినట్లు, ఇది పుంజు భూమిగా నమోదయిందని తెలిపారు. 1906నాటి రికార్డును ఎవరూ తారుమారు చేయలేరని స్పష్టం చేశారు. రైతులు కొన్న భూములు సర్వే నెంబర్ 377 లో ఉన్నదని, ఈ భూమిపై ఆరోపణలు చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు కానీ, వెనక ఉండి దుష్ప్రచారం చేయిస్తున్న వారు వాస్తవాలు గ్రహించాలని రికార్డులు పరిశీలించి ఏది చెరువు, ఏది పుంజి భూమి తెలుసుకోవాలన్నారు. శ్రీకాళహస్తి చెందిన రైతులు సర్వే నెంబర్ 377లోని భూమిని కొనుగోలు చేసిన 17 ఎకరాల 18 సెంట్లు భూమికి సంబంధించి 2004లో ప్రభుత్వం తిరుపతి కోర్టులో అప్పీల్ వేయగా, 2005లో కేసు డిస్మిస్ అయిందని, మరోసారి కూడా తిరుపతి కోర్టు లో కేసు డిస్మిస్ అయినట్లు తెలిపారు. తిరిగి ప్రభుత్వం 2006లో హైకోర్టులో వేయగా 2013లో హైకోర్టు కేసు ను డిస్పోస్ చేస్తూ రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టు లోను రైతుల కొనుగోలు చేసిన భూమి పట్టా భూమిని చెరువు కాదని నిరూపణ అయిందన్నారు. తదుపరి అప్పటి రెవెన్యూ మంత్రిని కలిసి మ్యూటేషన్ చేయాలని కోరగా 2014లో రైతులు విజ్ఞప్తిని పరిశీలించి చేయమని ఆదేశించినట్లు తెలిపారు. 2014లో ఇంప్లిమెంటేషన్ జరిగిందని వివరించారు. ఈ విషయమై అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అసెంబ్లీలో ఓటేరు చెరువులో ఎవరికైనా ప్రైవేటు రైతులకు పట్టాలు ఇచ్చారని ప్రశ్నించుగా అప్పటి రెవెన్యూ మంత్రి చెరువులో ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని చెప్పడం జరిగిందని తెలిపారు. 2004లో ముఖ్యమంత్రిని కలిసి రైతులు ఉమ్మడి భాగస్వామ్యం మీద ఉన్న జాయింట్ పట్టాను వారి వారి విక్రయ డాక్యుమెంట్లు ప్రకారం సబ్ డివిజన్ చేసి అడంగల్ లో నమోదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేయగా సదరు రైతుల విజ్ఞప్తిని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఓటేరు చెరువు వేరే రైతు భూములు వేరే స్పష్టంగా రికార్డు ఉందని ఆ రికార్డును సిపిఎం, సిపిఐ నాయకులు గాని, వెనక ఉండి అబాండాలు వేసి దుష్ప్రచారాలు చేస్తున్న వారు కానీ పరిశీలించుకోవచ్చని తెలిపారు. తమ రైతులు తమ పట్టా భూముల్లో మట్టి తోలుకుంటుంటే చెరువును ఆక్రమిస్తున్నారని అబాండాలు వేయడం తగదని, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటివి తగదన్నారు. చట్టపరంగా రికార్డులు పరంగా తమ రైతులను న్యాయంగా తమ భూమి కోసం చేస్తున్న పనులపై బురద జల్లి అసత్యాలు ప్రచారం చేయడం తీవ్రంగా ఖండించారు. ఏదైతే రైతులు చెందిన భూములు ఉన్నాయో ఆ భూముల్లోనే నేషనల్ హైవే కి ఆరు ఎకరాలు పోగా, అందులో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. అది చెరువు భూమి అయి ఉంటే నేషనల్ హైవే వారు చెరువులో రోడ్డు వేస్తారా.ఎక్కడైనా చెరువులో రోడ్డు వేయాల్సి వస్తే పిల్లర్స్ వేసి కింద నీటి నిల్వ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా వంతెన ఏర్పాటు చేస్తారని, అలా కాకుండా రోడ్డు నిర్మాణం చేశారంటే అది పక్కా రైతు భూమిలే కనుక రోడ్డు వేశారని గుర్తు చేశారు. ఎవరికైనా ఎలాంటి అనుమానాలు ఉన్న రికార్డులు పరిశీలించుకోవచ్చు అని స్పష్టం చేశారు. రెవిన్యూకు సంబంధించి అత్యున్నతమైన భూ రికార్డు 1906 బ్రిటిష్ నాటి ఏ వన్ రికార్డు లోనే నాడు పుంజు భూమిగా నమోదు అయి ఉందని, అది తమ రైతులు కొన్నారు అని, చెరువును ఆక్రమించుకో లేదుని స్పష్టం చేశారు. ఓటేరు చెరువును కాపాడుకుందామని, చెరువు పరిధిలో లేని రైతుల భూములపై విష ప్రచారాలు మానండి అని కోరారు. ఈ సమావేశంలో స్కిట్ మాజీ చైర్మన్ వంజవాకం గురుదశరథన్, టిడిపి నాయకులు సత్రవాడ ప్రవీణ్, అంజూరు రఘురాం, గోగినేని భాస్కర్ నాయుడు, స్వామి, మేకల జయరాం, అంజూరు సుధాకర్, కిషోర్, సర్పంచ్ బాలాజీ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై నిర్లక్ష్యం వద్దు



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: చౌడేపల్లి రీ సర్వేపై నిర్లక్ష్యం వద్దు లద్దిగంలో రీసర్వేను పరిశీలిస్తున్న ఆర్డిఓ భూముల రీ సర్వేపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రెవిన్యూ డివిజినల్ అధికారిణి భవాణి హెచ్చరించారు. గురువారం లద్దిగంలో నిర్వహించిన రీసర్వేను పరిశీలించారు. ముందుగా పైలెట్ గ్రామాల్లో పూర్తయిన తర్వాత మిగిలిన ప్రాంతాల్లో ప్రణాళికా బద్ధంగా రీ సర్వే చేపడతామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. రైతులకు ఫారం-19 నోటీసులు ఇచ్చిన తర్వాత వారి సమక్షంలోనే రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రోవల్ సాయంలో కచ్చితమైన హద్దులను నిర్ణయించాలని, గ్రామ కంఠం భూములను కూడా గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల పరిధిలో చెరువులను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. దీనిపై రెవెన్యూ సిబ్బంది దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం గ్రామస్థులో మాట్లాడి రీ సర్వే తీరుపై వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమం లో తాహశిల్దార్ హనుమంతు,సర్వేయర్ గుణశేఖర్,వి

## ఎస్ డి పి ఐ పార్టీ అధ్యక్షుడు వెంటనే విడుదల చేయాలి అంటూ....

## నిరసన దిగిన పార్టీ నాయకులు




పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి06: పలమనేరు నియోజకవర్గం పలమనేరు పట్టణం క్లాక్ టవర్ వద్ద గురువారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఎస్ డి పి ఐ పార్టీ పలమనేరు నియోజకవర్గ ఇన్చార్జ్ భాష మాట్లాడుతూ.నల్ల చట్టాల గురించి ప్రశ్నించిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంకే ఫైజీని ఈడి అక్రమ అరెస్టులు చేసినందుకు నిరసనలు వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. వర్ఫ్ బోర్డ్ బిల్లుల విషయమై ప్రభుత్వాన్ని నిలదీసి నందుకు కేసులు పెట్టి అరెస్టులు చేశారు. వెంటనే ఆయనను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిరసన కార్య క్రమాలు చేపడతామన్నారు. పలు విమర్శలు గుప్పించారు.

## సరఫరా గొలుసు స్థిరత్వంలో ...

## శ్రీసిటీ కీలక పాత్ర

### ఇండియా-జపాన్ వ్యాపార సమావేశంలో శ్రీసిటీ ఎండీ




న్యూఢిల్లీ,చిత్తూర్ ఎక్స్ ప్రెస్, మార్చి 06, 2025: న్యూఢిల్లీలోని ఫిక్కీ కార్యాలయంలో జరిగిన 48వ ఇండియా-జపాన్ బిజినెస్ కోఆపరేషన్ కమిటీ (IJBCC) మరియు జపాన్-ఇండియా బిజినెస్ కోఆపరేషన్ కమిటీ (IJBCC) ఉమ్మడి సమావేశంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రసంగించారు. పరిశ్రమ మరియూ ప్రాంతీయాభివృద్ధికి ఇండియా-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగిన ఈ సమావేశానికి జపాన్ నుంచి ఉన్నతస్థాయి పారిశ్రామిక ప్రతినిధులు హాజరయ్యారు."భవిష్యత్తు కోసం సుస్థిర సరఫరా గొలుసు వ్యవస్థను నిర్మించడం" అనే ప్లీనరీ సెషన్‌లో మాట్లాడిన డా. రవీంద్ర సన్నారెడ్డి, జపాన్ కంపెనీల సరఫరా గొలుసు స్థిరత్వ ప్రోత్సాహక కార్యక్రమంలో శ్రీసిటీ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. దేశంలోనే రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా, శ్రీసిటీలో ఇప్పటికే ఇసుజు, యూనిచార్మ్, డైకిన్, టీ.హెచ్.కే వంటి 31 జపనీస్ కంపెనీలు, వాటికి విడిభాగాలు సరఫరా చేసే పలు పరిశ్రమలు ఉన్నాయన్నారు. శ్రీసిటీలో ఓ.ఈ.ఎం. కంపెనీలు, టైర్-1 & టైర్-2 విడిభాగాల సరఫరా పరిశ్రమలు ఒకే చోట ఉండటం వలన సమర్థత పెరిగి, ఉత్పత్తి & లాజిస్టిక్స్ మరింత సులభతరం అవుతున్నాయన్నారు. పరిశ్రమ, విద్య, స్థిరమైన అభివృద్ధి శ్రీసిటీ దార్శనికతకు తార్కాణమని ఆయన స్పష్టం చేశారు.గత మూడు నెలల్లో హిరోషిమా, టొయామా, ఎహిమే ప్రాంతాల నుండి పలువురు జపనీస్ ప్రతినిధులు శ్రీసిటీని సందర్శించారని చెబుతూ, ఇది ఆ దేశానికి చెందిన పారిశ్రామిక సంస్థలు శ్రీసిటీకి ఇస్తున్న ప్రాముఖ్యతను తెలియచేస్తోందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెట్టుబడిదారులకు సత్వర అనుమతులు, ఇతర పలు ప్రయోజనాలు అందించడం ద్వారా శ్రీసిటీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జపాన్ భారత రాయబారి ఓనో కేయిచీ, భారత జపాన్ రాయబారి శిబి జార్జ్ (వర్చువల్ గా), IJBCC చైర్మన్ ఒంకర్ ఎస్. కన్వార్, IJBCC చైర్మన్ తత్సుఓ యాసునాగా, జపాన్ ఎకనామిక్, ట్రేడ్ మరియు ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ గాకు యోడా మరియు పలువురు ఉన్నత స్థాయి పారిశ్రామిక ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 1966లో స్థాపించబడిన IJBCCఇండియా-జపాన్ వాణిజ్య, పెట్టుబడి, సాంకేతిక సహకారాన్ని ప్రోత్సహించే ప్రముఖ వేదికగా కొనసాగుతోంది. ఫిక్కీ భారత వ్యాపార రంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ, అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్యాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్తోంది.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న జెసిబి రెండు ట్రాక్టర్లు సీజ్..







గంగవరం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: గంగవరం మండలం చిన్నూరు గ్రామం అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను గురువారం పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని గంగవరం పంచాయతీ చిన్నూరు గ్రామానికి చెందిన చిట్టిబాబు అనే వ్యక్తి గంగవరం రెవెన్యూ పరిధిలోని చిన్నూరు సమీపంలో గల వంకాయల చెరువులో ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా చెరువులోని మట్టిని జెసిబి ల సహాయంతో ట్రాక్టర్లకు నింపి అక్రమంగా తరలిస్తున్నాడని సమాచారం రావడంతో అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా చిట్టిబాబుకు జెసిబి తో పాటు పలమనేరు రూరల్ మండలం టీ ఒడ్డురుకు చెందిన, మల్లికార్జున రూపేష్ ల ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తూ పట్టుబడ్డ ఒక జెసిబి రెండు ట్రాక్టర్లను గనులు భూగర్భ శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.చిట్టిబాబు అనే వ్యక్తి తమ గ్రామ సమీపంలోని వంకాయల చెరువును చెరబట్టి గత ఆరు నెలలుగా చెరువులో అక్రమంగా మట్టిని రవాణా చేస్తూ.. చెరువులో భారీ గుంతలు చేసి ప్రమాద భరితంగా తయారై చెరువును నామరూపాలు లేకుండా చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు

## జాతీయ సైన్స్ వారోత్సవాల్లో ....


## బహుమతి గెలుపొందిన షేక్ హుస్నా



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 06: శ్రీకాళహస్తి ఎస్వీయూ క్యాంపస్ పాఠశాల, తిరుపతి లో జిల్లా స్థాయి, జాతీయ స్థాయి సైన్స్ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణంలోని కుమారస్వామి తిప్ప వద్ద నున్న మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ హుస్నా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మీకు నచ్చిన శాస్త్రవేత్త అనే అంశం పై వ్యాసం రాసిన షేక్ హుస్నా, జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందారు. ఈ జాతీయ స్థాయి సైన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గాదంకి లోని యన్. ఏ. ఆర్. యల్ డైరెక్టర్ పాత్రో, జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, ఏ. యం. ఓ, జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్ లు విద్యార్థిని షేక్ హుస్నా ను అభినందించి ఆమెకు ప్రశంసా పత్రాన్ని బాహూకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించి, ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి తిప్ప పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు షేక్ నౌజియా పాల్గొన్నారు.

## దొర స్వామి నాయుడు మృతి....

## తీరని లోటు




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 06: కుప్పం పిఈఎస్ మెడికల్ కళాశాల వ్యవస్థాపకులు దొరస్వామి నాయుడు మృతి తీరని లోటని ది పీపుల్ పవర్ ఎడిటర్ జీ వి రవి కుమార్ అన్నారు.గురువారం బెంగళూరులో తుది శ్వాస విడిచిన స్వర్గీయ దొరస్వామి నాయుడు మృతి పట్ల కుప్పంలో పలువురు, బీజేపీ. తులసినాథ్, మణిగోపాల్ యాదవ్, ప్రకాష్ పలువురు రాజకీయ నాయకులుసంతాపం ప్రకటించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్య వహిస్తున్న కుప్పంలో పి ఈ ఎస్ మెడికల్ కళాశాలను స్థాపించి, ఎందరో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశాడని దొరస్వామి నాయుడు సేవలను కుప్పం ప్రముఖులు కొనియాడారు. ఆయన మృతి తీరని లోటని తమలాంటి వారందరికో దొరస్వామి నాయుడు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన దొరస్వామి నాయుడు సేవలను కొనియాడారు.

## విద్యాభివృద్ధికి ....

## దొరస్వామి నాయుడు కృషి చిరస్మరణీయం

### బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీ నాథ్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మర్చి 06: చిత్తూరు జిల్లాలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన డాక్టర్ ఎంఆర్ దొరస్వామి నాయుడు దక్షిణాది రాష్ట్రాల్లో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారని , ఆయన కృషి చిరస్మరణీయమని బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీ నాథ్ పేర్కొన్నారు. 40 మంది విద్యార్థులతో ప్రారంభమైన పీఈఎస్ విద్యా సంస్థల్లో నేడు వేలాదిమంది విద్యార్థులు చదువుకుంటున్నారని, మారుమూల ప్రాంతమైన కుప్పంలో పి ఈ ఎస్ మెడికల్ ఆస్పత్రిని ఏర్పాటు చేసి నామమాత్రపు వైద్య ఖర్చులతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రజలకు అందజేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. పిఇఎస్ విద్యా సంస్థలు దక్షిణాది రాష్ట్రాలకే తలమానికంగా మారిందని, అలాంటి విద్యా సంస్థలను నెలకొల్పిన డాక్టర్ ఎంఆర్ఎఫ్ దొరస్వామి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.

## కంటి ఆపరేషన్ కు 14 మంది ఎంపిక

పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి06: చౌడేపల్లి మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం యం.యన్.కంటి ఆసుపత్రి చెన్నై వారి ఆద్వర్యం లో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు.మొత్తం 35 మందికి పరిక్షలు చేయగా అందులో ఆపరేషన్ కు 14 మందిని ఎంపిక చేశారు.ఉచిత అద్దాలకు 10 మందిని ఎంపిక చేశారు.ఎంపికైన వారికి ఉచిత మందులు పంపిణీ చేస్తారు.ఈ వైద్య శిభిరం లో డాక్టర్ జి.పవన్ కుమార్,కంటి వైద్య నిపుణులు డాక్టర్ అబ్బాస్,పి.హెచ్.సి సిబ్బంది.యం.యన్.ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





## 45 రోజుల్లో రూ. 30 కోట్ల లాభం

లక్నో : మహాకుంభమేళా చాలా మంది రాతల్ని మార్చేసింది. ఆన్ లైన్ లో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే మాత్రమే కాదు.. ఇలా బయటకు తెలియని చాలా మంది సూపర్ స్టార్లు అయ్యారు. కోట్లకు కోట్లు సంపాదించుకున్నారు. అలాంటి వారిలో ఒకరు బోటు యజమాని. ఆయన నెరన్నరలో ఏకంగా ముప్పై కోట్ల రూపాయలు సంపాదించారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా సందర్భంగా జరిగిన భారీ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వివరించారు. వివిధ రంగాలలో 3 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. పడవ నడిపే కుటుంబం ఎంత సంపాదించిందో యోగి ఆదిత్యనాథ్ వివరించారు.

## రాజుగారిని పట్టించుకొనేవాడెవరు...

విజయనగరం : లుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న సీనియర్ నేత అశోక్ గజపతి రాజు ఇక రాజకీయాల నుంచి తప్పుకున్నట్లే కనిపిస్తుంది. ప్రస్తుతమున్న రాజకీయాల్లో తాను పనికి రానని ఆయన డిసైడ్ అయ్యారు. అందుకే తన వారసురాలిని పాలిటిక్స్ లోకి దించారు. అశోక్ గజపతి రాజు చంద్రబాబు నాయుడుతో సమానమైన రాజకీయ అనుభవం ఉన్న నేత. . విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు పేరు పూర్తిగా కనుమరుగైంది. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారని చెబుతున్నారు. తనకు ఎలాంటి పదవులు వచ్చే అవకాశం లేదని అశోక్ గజపతి రాజు దాదాపు ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. ప్రస్తుతం అశోక్ గజపతి రాజును పార్టీ కూడా పట్టించుకోకపోవడం లేదు. ఆయన పేరు కూడా ఎక్కడా నేతల నోటి నుంచి ప్రస్తావనకు రావడం లేదు. ఆయన ఊసే లేదు. రాజ్యసభకు పంపుతారని అనుకున్నా ఆ పేరు కూడా పరిశీలనలోకి తీసుకోవడం లేదు. అశోక్ గజపతి రాజు శకం రాజకీయంగా ముగిసినట్లేనన్నఆయన అభిమానులు భావిస్తున్నారు. 2019 ఎన్నికలలో ఓటమి తర్వాత అశోక్ గజపతి రాజులో కొంత నైరాశ్యం అలుముకుంది. దీంతో పాటు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ట్రస్ట్ విషయంలోనూ జోక్యం చేసుకుంది. న్యాయస్థానాలకు వెళ్లి పోరాడాల్సి వచ్చింది. టీడీపీ ఆ సమయంలో కొంత వరకూ మద్దతుగా ఉన్నప్పటికీ ఎన్నికల తర్వాత మాత్రం ఆయన ఊసే వినిపించడంలేదు విజయనగరంలో మొన్నటి ఎన్నికల్లో తన కుమార్తె ఆదితి గజపతిరాజు గెలవడంతో భవిష్యత్ రాజకీయాల ను ఆమెకే అశోక్ గజపతి రాజు అప్పగించినట్లు చెబుతున్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036